ధన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు రాస్తారోఖో

కొనుగోలు చేస్తామని అధికారుల హామీ

హామీల అమలుతో హర్షం వ్యక్తం చేసిన అన్నదాతలు

పాలేరు, ఏప్రిల్ 30 (వాయిస్ టుడే) మండలంలోని చేగొమ్మ సొసైటీ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో దాన్యాన్ని కొనుగోలు చేయకుండా కాలయాపన చేయడంతో రైతులు చాలా అసహనంతో ఉండి ఆందోళన చెందుతుండటంతో బుధవారం ప్రకృతిలో మార్పులు రావడం ఒకే సారి గాలి దుమారంతో నల్లటి మేఘాలు కమ్ముకొని చిరుజల్లు రావడంతో ఆగ్రహించిన చేగొమ్మ, ముత్యాలగూడెం, చింతల తండా, కేశవాపురం గ్రామానికి చెందిన పలువురు రైతులు ముకుమ్మడిగా చేగొమ్మ క్రాస్ రోడ్డు వద్ద సూర్యాపేట పేట.. ఖమ్మం రహదారిపై రాస్తారోఖో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టం చేసి వేలాది రూ. పెట్టుబడులు పెట్టి వరి దాన్యాన్ని పండించి, చేగొమ్మ సొసైటీ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో రాసులు (కుప్పలు)పోసి కంటాల కోసం రోజుల తరబడి నిరీక్షస్తున్నామని, వాటిని ఏ అధికారి వచ్చి కొనుగోలు చేయడం లేదని ఆవేదన చెందారు.ఇదే అదునుగా ప్రకృతి కూడా అన్నదాతల పై కక్ష కట్టినట్టుగా ఆకాశం మెగావృత్తమై చిరుజల్లులు రావడం దాన్యపు రాసులకు పట్టాలు కప్పడం జరిగిందని, అయిన అక్కడక్కడ ప్రభుత్వం పట్టాలు(టార్పాలిన్)సరఫరా చేయకపోవడంతో వడ్లు కొంత మేర తడిసిపోయాయని ఆవేదన చెందారు. ఇప్పటికైనా సొసైటీ అధికారులు దాన్యం కాంటలు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలిసిన ఎస్సై నాగరాజు, ఏ%శీ% వాణి రాస్తారోఖో చేస్తున్న రైతులతో సంప్రదించి ధాన్యన్ని వరుస క్రమంలో ప్రతీ రైతు దగ్గర నుండి కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో శాంతించిన రైతులు రాస్తారోఖో ను విరమించారు. అనంతరం బుధవారం మధ్యాహ్నం నుండి కాంటలు ప్రారంభించిన, లారీలకు ధాన్యన్ని ఎత్తి మిల్లులకు తరలించారు. దీంతో పలువురు రైతులు సొసైటీ సిబ్బందిని, ఎస్సై నాగరాజు, ఏవో రామడుగు వాణి తదితర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

పదవీ విరమణ పొందుతున్న జిఎంలకు ఆత్మీయ సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 30: సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు సిపిపి డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో బుధవారము నాడు సింగరేణి సంస్థ లో వివిధ ఏరియా లో వివిధ హోదాలలో పని చేసి ప్రస్తుతము కార్పొరేట్ పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్ల నందు జిఎం లుగా పనిచేస్తూ బుధవారం పదవీ విరమణ పొందుతున్న సంధర్భముగా జిఎం(పర్చేస్) ఎం.సుబ్బారావు, జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు, ఎస్ఓటు డైరక్టర్ జి.కమలాకర్ భూషణ్ ని డైరక్టర్(ఈ%డ%ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ డైరక్టర్(పి%డ%పి) %డ% పా కే.వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా డైరక్టర్ (ఈ%డ%ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ డైరక్టర్(పి%డ%పి) %డ% పా కే.వెంకటేశ్వర్లు వివిధ డిపార్ట్మెంట్ల జనరల్ మేనేజర్లు మాట్లాడుతూ పలు పదవుల్లో సింగరేణి సంస్థ లో పలు పదవుల్లో వారు క్రమ శిక్షణ తో, అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని, మైనింగ్, మేనేజ్మెంట్ సర్వీస్ మరియు ఈ%డ%ఎం విభాగానికి వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవి విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో డైరక్టర్ (ఈ%డ%ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ డైరక్టర్(పి%డ%పి) %డ% పా కే.వెంకటేశ్వర్లు, పదవీ విరమణ పొందుతున్న జిఎం(పర్చేస్) ఎం.సుబ్బారావు, జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు, ఎస్ఓటు డైరక్టర్ జి.కమలాకర్ భూషణ్ తో పాటు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(ఈ%డ%ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, జిఎం(ఫైనాన్స్) ఎం.సుబ్బా రావు, జిఎం(డబల్యూఎస్%డ% ఈఎం) ఫిజరాల్డ్ జేసురత్నం, జిఎం(ప్రాజెక్ట్ ప్లానింగ్) కే.సాయి బాబు, జిఎం(ఈ%డ%ఎం) ఓసిపి డివిఎస్ సూర్యనారాయణ రాజు, జిఎం(ఈ%డ%ఎం) ఎస్.వి.రామ మూర్తి , జిఎం(ఆర్%డ%డి) ఆర్.నారాయణ రావు , జిఎం(సిఎంసి) శ్రీనివాస రావు, సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, జిఎం(సోలార్) జిఎస్ జానకి రామ్, జిఎం(ఈ%డ%ఎం) స్టోర్స్ ఎలిషా, జిఎం(హెచ్ఆర్డి) జి.రఘుపతి, జిఎం(ఐ%డ%పిఎం) ఎస్.మధుసుధన్ ఇతర జిఎం లు, అధికారులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు:ఎస్పీ గంగాధరరావు

(కృష్ణా జిల్లా ప్రతినిధి)గన్నవరం గన్నవరం మండలం మరియు పరిసర ప్రాంతాలలో ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు అన్నారు.ఎస్పీ కార్యాలయం నుండి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. మే 2 వ తేదీన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో గన్నవరం ఎయిర్ పోర్టు పరిసర ప్రాంతాల్లో అనధికారికంగా ఎవరైనా డ్రోన్లు ఎగరవేసిన , బ్లాక్ బెలూన్స్, ఇతర రకాలైన బెలూన్స్ ఎగరవేసిన, కార్యక్రమానికి అంతరాయం కలిగించడానికి ప్రయత్నించిన, రహదారులకి అంతరాయం కలిగించిన, ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేసిన అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఏప్రిల్30వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామం తోగ్గరాయి క్రాస్ రోడ్ లో రెండు చలివేంద్రాలు ప్రారంభం చేసిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండల వేడి పెరిగిన క్రమంలో కనుకుల, మంచిరామి, తోగరాయి,రామునిపల్లీ గ్రామాల ప్రజలకు, దారి ప్రయాణికులకు కొంత ఉపశమనం కోసం చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని అన్నారు. తాళ్ళపల్లి ఆగయ్య ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని, అపద ఉన్నచోట తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ తప్పకుండా విద్య ,ఉపాధి,వైద్య, క్రీడా పరమైన అవసరాలకు తప్పకుండా ముందు ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు పాల రామారావు, వాసు అయ్యగారు,రామచంద్ర రెడ్డి, కర్రె కుమార్.తిరుపతి రెడ్డి,కుమార్ బాబు, మైలారం నారాయణ,ఇల్లందుల శ్రీనివాస్,డాక్టర్ శ్రీనివాస్,కోట కుమార్ రెడ్డి, బోగ సాయి,సతీష్, కోతిరెడ్డి రాంరెడ్డి, టిఆర్ఎస్ యూత్ ఇంచార్జి రాజు, అంజయ్య,శ్రీనివాస్, ఓర్రె అజయ్,తుమ్మ రాజేశం,ఉప్పు సది, శశి,క్యాదాసి ప్రణయ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉన్న ఆర్ఓ ప్లాంట్‌కు త్రాగునీటి సదుపాయాన్ని కల్పించిన ఏరియా సింగరేణి సంస్థ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 30: శ్రీ ఇంక్లైన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి %డ% మెడికల్ కాలేజ్ సూపర్డెంట్ రాధ మోహన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగుల నిమిత్తం ఆర్ఓ ప్లాంట్ ను నిర్మించామని, ప్లాంటుకు త్రాగు నీటి కొరకు ఏర్పాటుచేసిన బోరు నుండి వస్తున్న నీటి ద్వారా తరచుగా ఆర్ఓ ప్లాంట్ పాడవుతుందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కి అభ్యర్థన చేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన కొత్తగూడెం ఏరియా జిఎం త్రాగునీటి పైప్ లైన్ ను ఏర్పాటు చేయాలని సంబంధిత సివిల్ అధికారులకు ఆదేశించడం జరిగింది. దాదాపు లక్ష రూపాయల వేయంతో రామవరం ఏరియాలోని పంజాబ్ గడ్డ నుండి సింగరేణి నూతన త్రాగునీటి పైప్ లైన్ ఏర్పాటు చేసినట్లుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. అలాగే ఈ యొక్క త్రాగునీటి పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేసిన ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ వారి బృందాన్ని అభినందించడం జరిగింది.

బీద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఏప్రిల్-30 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పలువురు దాతల సహకారంతో బుధవారం స్థానిక వాసవి మాత దేవాలయంలో భూపాలపల్లి ఆజాంనగర్ కు చెందిన ఇల్లందుల లక్ష్మీ భర్త శంకరయ్య దంపతులు పేదరికంతో బాధపడుతున్నామని, ఆర్యవైశ్య సంఘ%శీ%ను కోరగా ఇల్లందుల శంకరయ్యకు పన్నెండు వేల రెండు వందల రూపాయలను ఆర్థిక సహాయం ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి , ముఖ్య సలహాదారు లు పల్ల కిషన్ , అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి అల్లంకి లింగమూర్తి, అల్లంకి ఆనందం వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి, పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు బాదం వాణి, రామిడి లత , ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ తొడుపునూరి రాజేంద్రప్రసాద్, క్యాషియర్ కొమురవెల్లి శ్రీనివాస్ , సంఘం నాయకులు కొమురవెల్లి రమేష్ , రామిడి రవీందర్ పలువురు ఉన్నారు.

సిపిఐ పార్టీలో 25 కుటుంబాలు చేరిక

పాలేరు, ఏప్రిల్ (30వాయిస్ టుడే): ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట పరిధిలో బిఆరెస్ పార్టీ నుండి 25కుటుంబాలు బుధవారం సీపీఐ పార్టీలో చేరాయి. రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మొహమ్మద్ మౌలానా,జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పార్టీలో చేరిన వారికీ ఎర్ర జండాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. స్వాగతం పలుకుతూ ఈ సందర్భంగా పార్టీలో చేరిన కుటుంబాలకు సిపిఐ జిల్లా సమితి తరపు నుంచి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గతంలో ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీకి ఉన్న వైభవాన్ని తీసుకురావడమే లక్ష్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందన్నారు. పార్టీలో చేరిన కుటుంబాలకు ఎర్రజెండా అండగా నిలుస్తుంది అన్న భరోసాని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండల సమితి సభ్యులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ నెంబర్ 25/2023 ద్వారా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2 ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించిన పోటీ పరీక్ష ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా అధికారులు బుధవారం అందజేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమావేశంలో భద్రాద్రి జోన్-%×ఎ% పరిధిలో 45 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ గా టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఏప్రిల్ 26వ తేదీన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్స్ ను డిప్యూటీ డైరెక్టర్ ఎస్సి కులాల అభివృద్ధి శాఖ, డిడి వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, డిడి గిరిజన అభివృద్ధి శాఖ అధికారులు పరిశీలన చేశారు. జిల్లా కలెక్టర్ హనుమకొండ/ నోడల్ అథారిటీ భద్రాద్రి జోన్-%×ఎ% చే టీజీపీఎస్సీ ద్వారా ఎంపిక కాబడిన అభ్యర్థులందరికీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2 నియామక పత్రాలను అందజేశారు.

మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ రక్షణగా నిలుస్తున్న హుస్నాబాద్ షీటీమ్ బృందం

ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి

మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుంది

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు

వాయిస్ టుడే ప్రతినిధి మే ఒకటి హుస్నాబాద్ ప్రతినిధి: హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని "మాలపల్లి" గ్రామంలో ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు,

సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన హుస్నాబాద్ ఏఎస్ఐ మణెమ్మ, హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళ కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ

ఎస్. ఎస్. సి - 2025 ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన త్రివేణి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 30: ఎస్.ఎస్.సి ఫలితాలలో ఎప్పటిలాగే త్రివేణి విద్యార్థులు తమ సత్తా చాటారు. టాప్ మార్కులను సాధించి తమ ప్రతిభను చూపారు. ప్రగతి ఫలాల తెలంగాణాలో రాష్ట్రవ్యాప్తంగా బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ పత్రికలకు ప్రకటనను విడుదల చేసారు. తమ విద్యార్థులు గత ఎస్.ఎస్.సి గ్రేడుల్లో తమ విద్య సంస్థ సత్తా చాటిందని, ఈ ఏడాది కూడా అదే స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి తమ త్రివేణి ముందంజలో ఉందని నిరూపించుకుంద న్నారు. ఎస్.ఎస్.సి మార్కుల ప్రకారం 600కి మార్కులు 593 మా విద్యార్థిని ఆర్.రిషిక శ్రీ స్టేట్ 4వ ర్యాంకు సాధించినదని తెలిపారు. అంతే కాకుండా 590, 587, 587,587, 586,586, 586,586, 584, 583,583,583,582,582, 581, 581, 581, 581, 580, 580, 580 ఆ పైన సాధించిన వారు 22 మంది, 570 పైన సాధించినవారు 42 మంది సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమమైన ఫలితాలు సాధించి త్రివేణిని మొదటి స్థానంలో నిలిపారని తెలిపారు.కొత్తగూడెంలోని త్రివేణి హైస్కూల్లో 600కి గాను 593 మార్కులను సాధించి కొత్తగూడెం త్రివేణి ఖ్యాతిని చాటిచెప్పారు, 580 పైన నలుగురు, 570 పైన 19 మంది, 560 పైన 35 మంది, 550 పైన 53 మంది సాధించారని డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ తెలిపారు. కొత్తగూడెం పట్టణంతో పాటు జిల్లా, రాష్ట్రస్థాయి లో తన కంటూ ఒక ప్రత్యేకతను త్రివేణి కలిగి ఉందన్నారు. అనుభవం, అంకితభావంగల బోధనా సిబ్బంది ఉండటంవలన ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు.విజయం సాధించిన విద్యార్థులకు త్రివేణి పాఠశాలల డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వై. వి. సురేష్, శ్రీనివాస్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, అభినందలను .

రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావుకు సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ శుభాకాంక్షలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 30: రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించిన కె. రామకృష్ణారావు ను సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి సంస్థ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. కె.రామకృష్ణారావు ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉంటూ సింగరేణి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఒకరిగా సంస్థ అభివృద్ధికి ఎంతగానో సహకరించారని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.